http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 13 జనవరి 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# సంక్రాంతి కానుకగా..

## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

## ప్రభుత్వ ఉద్యోగుల డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు

## ఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధులు

ఒక్కరోజు సెలవు తీసుకుందామనుకున్నా ఏదో ఒక పని వచ్చిపడుతోంది

ఇప్పటి వరకు తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు

ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరు

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రేవంత్ సంక్రాంతి కానుక ప్రకటించారు. ఉద్యోగులకు మరో డీఏ ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ ప్రకటన చేశారు. డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చా. రేపో మాపో డీఏ జీవో వస్తుంది'అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్లకు డీఏ,డీఆర్ పెంపు ప్రకటించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది పెన్షనర్లకు ఉపశమనం కలగనుంది. ప్రస్తుతం అమలులో ఉన్న 30.03శాతం డీఆర్‌ను 33.67శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంపు 2018 జూలై 1 తర్వాత రిటైర్డ్ అయిన పెన్షనర్లకు వర్తించనుంది. 2020 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి ఇది ప్రత్యక్ష లాభం కలిగిస్తుంది. 2018కి ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్లకు కూడా డీఆర్ పెంపు వర్తించనుంది. 2015 పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి డీఆర్ 68.628శాతం నుంచి 73.344శాతానికి పెరిగింది. 2016 పే స్కేల్స్ పెన్షనర్లకు డీఆర్ 42శాతం నుంచి 46శాతానికి పెంపు జరిగింది. UGC/AICTE 2006 పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి డీఆర్ 221శాతం నుంచి 230శాతానికి పెరిగింది. ఈ పెంపు విద్యా రంగానికి చెందిన పెన్షనర్లకు గణనీయమైన లాభం కలిగించనుంది. పెరిగిన డీఆర్ 2023 జూలై 1 నుంచి అమలులోకి వస్తుంది. 2023 జూలై నుంచి 2025 డిసెంబర్ వరకు పెరిగిన డీఆర్ బకాయిలు చెల్లించనున్నారు. ఈ బకాయిలు మొత్తం 30 నెలవారీ వాయిదాల్లో చెల్లించబడతాయి. 2026 జనవరి నెల పెన్షన్‌తో పెరిగిన డీఆర్ - మిగతా3లో

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్
- పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తింపు
- జనవరి నెల వేతనంతో పాటు పెరిగిన డీఏ చెల్లించనున్న ప్రభుత్వం
- 'జిల్లాల సరిహద్దులు మార్చాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయి
- అందుకే జిల్లాల పునర్విభజన కోసం ఒక రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నాం
- సన్న వరిధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల
- వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

## దేశీ బుల్లెట్‌లో రాకెట్!





## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

- యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదు
- మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది
- 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకం
- ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం

# వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- యూరియా ఇవ్వని వ్యక్తి.. పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 14 పరిశ్రమలు ఎందుకు పారిపోయాయి
- మూటలు కట్టి డబ్బులను ఢిల్లీకి తరలిస్తున్నారు
- పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని
- యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా
- "కృష్ణా జలాలు మన వద్ద ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు

**మహబూబ్‌నగర్**

బీఆర్ఎస్ హయాంలో పెట్టిన పరిశ్రమలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ హబ్ పెట్టి 14 పరిశ్రమలు తెస్తే ఇప్పుడు పారిపోయేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని విమర్శించారు. యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా చేశారు. "కృష్ణా జలాలు మన వద్ద - మిగతా3లో



## నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ

- బీఆర్ఎస్, ఎంఐఎంపై కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- 'ఉపాధి హామీ కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించాం
- పారదర్శకత, జవాబుదారీతనం తీసుకొచ్చాం
- వంద రోజుల పని దినాలను 125కి పెంచాం
- వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నాం.
- నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాం



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

- ఈసీకి మరోసారి మమతా బెనర్జీ లేఖ
- 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆరోపణ
- నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఈసీకి ఇది ఐదో లేఖ



## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..

- అందుకే ట్రంప్-మోదీ మధ్య దూరం!: అమెరికా రాయబారి
- ట్రంప్, మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనన్న అమెరికా రాయబారి
- ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద దేశమన్న సెర్గియో గోర్
- రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని వ్యాఖ్య



## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు

- ఎన్‌హెచ్ఏఐపై నితిన్ గడ్కరీ ప్రశంసలు
- బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు
- నూతన సాంకేతికతతో అద్భుతంగా నిర్మించారన్న గడ్కరీ
- ఈ రికార్డులు దేశానికి, ఏపీకి గర్వకారణమన్న చంద్రబాబు

# దేశీ బుల్లెట్‌లో రాకెట్!

"ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్యా... బుల్లెట్ దిగిందా లేదా?" అంటాడో హీరో. ఇప్పుడీ డైలాగును ఐఐటీ మద్రాస్ కూడా గర్వంగా కొట్టేయవచ్చు. అవును మరి.. ప్రపంచంలోని ఏ దేశానికీ లేని సరికొత్త, వినూత్నమైన తుపాకీ గుండును ఈ సంస్థ విజయవంతంగా తయారు చేసి పరీక్షించింది కూడా. ఈ సరికొత్త తుపాకీ గుండును, ధనుష్ హోవిట్జర్, కే-9 వజ్ర-టీ, బోఫోర్స్ వంటి తుపాకుల్లో పెట్టి కాల్చామనుకోండి... ఒకొక్కటీ మామూలు బుల్లెట్ల కంటే సగం దూరం ఎక్కువ ప్రయాణిస్తాయి. అదే సమయంలో వీటి విధ్వంసక శక్తి ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఈ అద్భుత ఆవిష్కరణ విశేషాలు...



దేశ సరిహద్దుల రక్షణలో శతఘ్ని వ్యవస్థల పాత్ర చాలా కీలకం. అయితే వీటితో ఒక చిక్కుంది. ధనుష్ హోవిట్జర్‌సహా 155 మిల్లీమీటర్ల గుండ్లు వాడే తుపాకులు ప్రయాణించగలిగే దూరం 40 కిలోమీటర్లకు మించదు. అందుకే మన భద్రత దళాలు వీటిని సరిహద్దుల్లో అతి దగ్గరి నుంచి జరిపే దాడులకు మాత్రమే ఉపయోగిస్తుంటారు. కొంచెం ఎక్కువ దూరంలోని లక్ష్యాలను తాకాలంటే ప్రళయ్ (150 - 500 కిలోమీటర్లు) లేదా పినాక (40 - 90 కి.మీ)లు వాడాల్సి ఉంటుంది. తుపాకులతో పోలిస్తే రాకెట్లతో పనిచేసే క్షిపణుల తయారీ, మోహరించడం రెండూ వ్యయ, ప్రయాసలతో కూడుకున్నవే. ఇలా కాకుండా.. తూపాకులతోనే వంద కిలోమీటర్ల దూరాన్ని కూడా తాకగలిగితే...? ఐఐటీ మద్రాస్ అభివృద్ధి చేసి, విజయవంతంగా పరీక్షించిన రామ్‌జెట్ ఇంజిన్లు సరిగ్గా ఇదే పని చేస్తాయి.

**ఏమిటీ రామ్‌జెట్?**


రాకెట్ ఇంజిన్ మాదిరిగానే ఇది కూడా ఓ ఇంజిన్. అంతే. కాకపోతే.. రాకెట్ ఇంజిన్ల మాదిరి వీటిల్లో బోలెడన్ని విడిభాగాలు ఉండవు. గాలిని పీల్చుకుని, తనలోని ఇంధనానికి కలిపి ముందుకు దూసుకెళుతూంటుంది. ధ్వని కంటే మూడు నుంచి ఆరు రెట్లు ఎక్కువ వేగంతో వెళ్లగలదు. ఇంజిన్లతో పనిచేసే క్షిపణులు రష్యాతోపాటు ఫ్రాన్స్, ఇండియా, ఫ్రాన్స్, చైనా, స్వీడన్, యూకేల వద్ద మాత్రమే ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా వద్ద కూడా లేవు. ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తల పరిశోధనల పుణ్యమా అని ఇప్పుడు ఈ టెక్నాలజీ క్షిపణుల కంటే చాలా తక్కువ సైజులో ఉండే తుపాకీ గుళ్లలోకి చేరిపోయింది. భారత ఆర్మీ బోర్డు, ఐఐటీ మద్రాస్‌లు సంయుక్తంగా తయారు చేసిన రామ్‌జెట్ ఆధారిత తుపాకీ గుండ్లను ప్రోఖ్రాన్‌లో విజయవంతంగా పరీక్షించారు. ప్రొఫెసర్లు పి.ఎ.రామకృష్ణ, హెచ్ఎస్ఎన్ మూర్తి, జి.రాజేశ్, ఎం.రామకృష్ణ, మురుగయన్, లాజర్‌లతోపాటు విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ పి.ఆర్.శంకర్, లెఫ్టినెంట్ జనరల్ హరి మోహన్ అయ్యర్, డాక్టర్ యేగేశ్ కుమార్ వేలరిలతో కూడిన బృందం రామ్‌జెట్ ఆధారిత తుపాకీ గుండ్ల తయారీలో కీలకపాత్ర పోషించారు.

**క్షిపణుల్లోనూ వాడవచ్చు: ప్రొఫెసర్ రామకృష్ణ**

రామ్‌జెట్ టెక్నాలజీని బోఫోర్స్ మినహా ఇతర క్షిపణుల్లో వాడేందుకు తాము అభివృద్ధి చేసిన టెక్నాలజీ ఉపయోగపడుతుందని ఐఐటీ మద్రాస్‌లోని ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగపు అధ్యక్షుడు ప్రొఫెసర్ పి.ఎ.రామకృష్ణ తెలిపారు. ఈ దిశగా ఇప్పటికే కొన్ని ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిపారు. తొలుత తాము 76 మిల్లీమీటర్ తుపాకులతో రామ్‌జెట్ ఆధారిత తుపాకీ గుండ్లను పరీక్షించి చూశబుూమని, ఆ తరువాత దశలవారీగా 155 మిల్లీమీటర్ల శతఘ్ని వ్యవస్థకు విస్తరించామని వివరించారు. గత ఏడాది సెప్టెంబరులో దియోలాలీలోని స్కూల్ ఆఫ్ ఆర్టిలరీలో విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని, తుపాకీ నుంచి గుండు చాలా స్పష్టంగా బయటపడటంతోపాటు స్థిరమైన వేగంతో ప్రయాణించిందని, రామ్‌జెట్ ఇంజిన్ కూడా సకాలంలో మండిందని ఆయన వివరించారు. డిసెంబరులో వీటిని పోఖ్రాన్‌లోని ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో పరీక్షించామని తెలిపారు. ప్రస్తుతం ఈ టెక్నాలజీకి తుదిమెరుగులు దిద్దుతున్నామని, అన్నీ సవ్యంగా సాగి భద్రత దళాలు వాడటం మొదలుపెడితే ఖర్చు కలిసిరావడమే కాకుండా.. వ్యూహాత్మకంగానూ ఎన్నో ప్రయోజనాలుంటాయని చెప్పారు.


# భూటాన్ కార్ల స్మగ్లింగ్ కలకలం..
# ఎంబసీ కారుగా నమ్మించి..

**కొచ్చి:** కేరళలోని కొచ్చిలో భూటాన్ కార్ల స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. భూటాన్ నుండి అక్రమంగా భారత్‌కు తరలించిన టయోటా ల్యాండ్ క్రూయిజర్ కారును.. భారత రాయబార కార్యాలయం (×అఃఋఖఅ జుఎఋంంఎ) వాహనంగా నమ్మించి, విక్రయించిన ఘటనపై కొచ్చి పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీకి చెందిన రోహిత్ బేడీ అనే వ్యక్తి ఎడపల్లి(కేరళ)కి చెందిన మహమ్మద్ యాహ్యాను నమ్మించి, కారు విక్రయానికి రూ. 14 లక్షలకు డీల్ కుదుర్చుకున్నాడు. విలాసవంతమైన కార్లను తక్కువ ధరకే విక్రయించడానికి మోసగాళ్లు వాటిని 'ఎంబసీ వెహికల్'గా చెబుతుంటారు. దీనిని నమ్మిన బాధితుడు, దఫదఫాలుగా నగదు రూపంలోనూ, బ్యాంక్ బదిలీల ద్వారా కారు కొనుగోలుకు మొత్తం సొమ్మును చెల్లించాడు. గత ఏడాది అక్టోబర్‌లో కస్టమ్స్ విభాగం చేపట్టిన 'ఆపరేషన్ నుంఖోర్'లో భాగంగా హిమాచల్ ప్రదేశ్ రిజిస్ట్రేషన్ కలిగిన ఈ ల్యాండ్ క్రూయిజర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భూటాన్ నుండి అక్రమ మార్గాల్లో దిగుమతి చేసుకుని, నకిలీ పత్రాలతో భారత్‌లో రిజిస్ట్రేషన్ చేయించిన వాహనాలను అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. తాను కొనుగోలు చేసిన కారు ఎంబసీ వాహనం కాదని, అక్రమంగా స్మగ్లింగ్ చేసినదని గుర్తించిన బాధితుడు యాహ్యా, తనను మోసం చేసిన బ్రోకర్‌పై ఎర్నాకులం సెంట్రల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో దీని వెనుక భారీ నెట్‌వర్క్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. భూటాన్‌లో పన్నులు తక్కువగా ఉన్న కారణంగా, అక్కడి నుంచి కార్లను దిగుమతి చేయడం లేదా పాత కార్లను కొనుగోలు చేసి భారత్‌కు తరలించడం లాంటి పనులను ముఠా సభ్యులు చేస్తుంటారు. అలాగే భారీ దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేదా భారత సైన్యానికి చెందిన నకిలీ ఎన్ఓసీలను సృష్టిస్తారు. తరువాత హిమాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసి, కేరళ తదితర దక్షిణాది రాష్ట్రాల్లోని కొనుగోలుదారులకు భారీ ధరలకు ఆ కార్లను విక్రయిస్తుంటారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు రోహిత్ బేడీపై ఐపిసి సెక్షన్ 406 (నమ్మక ద్రోహం), 420 (చీటింగ్) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ అనూప్ సి నేతృత్వంలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కొనుగోలుకు సంబంధించిన పత్రాలను, బ్యాంక్ లావాదేవీల వివరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ స్మగ్లింగ్ రాకెట్‌లో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.



# జనవరిలోనే మోడీకి కొత్త ఆఫీస్

**న్యూఢిల్లీ :** సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నూతన పార్లమెంట్ భవనం నిర్మాణం పూర్తయి.. అందులోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్' సిద్ధమైంది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన ఈ అత్యాధునిక కార్యాలయం ఈ నెలలోనే అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రధాని ఆఫీసు, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు ఉంటాయి. సౌత్, నార్త్ బ్లాక్‌లను పురాతన భారతీయ నాగరికతను తెలిపే మ్యూజియంగా మార్చనున్నారు. ఢిల్లీలోని రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం దాదాపు సిద్ధమయ్యింది. భవనానికి తుది మెరుగులు దిద్దుతుండగా.. కొత్త ఆఫీసులోకి ప్రధాని మోదీ ఈ నెలలోనే అడుగుపెట్టను న్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి కార్యాలయం నిర్మాణం చేపట్టారు. దీనికి 'సేవా తీర్థ' అని నామకరణం చేశారు. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉండగా.. ఒకటి ప్రధాని ఆఫీసు, రెండోది క్యాబినెట్ సెక్రటేరియట్, మూడోది జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఏర్పాటుచేస్తున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో ఇప్పటికే పార్లమెంట్ భవనం, ఉప-రాష్ట్రపతి నిలయం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని కార్యాలయం దాదాపు పూర్తి కాగా.. ఎనిమిది మంత్రిత్వ శాఖల భవనాల్లో మూడు ఇప్పటికే అందుబాటులోకి వచ్చి కార్యకలాపాలు మొదలయ్యాయి. కాగా, గతంలో ప్రధాని ఆఫీసుకు ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ అనే పేరును సూచించారు. కానీ తర్వాత దానిని సేవా తీర్థ్ (సేవకు పవిత్ర స్థలం అని అర్థం) అని నామకరణం చేస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యాలయానికి సమీపంలోనే ప్రధాన మంత్రి నివాసం కూడా నిర్మిస్తున్నారు. అది సిద్ధమయ్యాక, ఆయన 7, లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని నివాసం నుంచి అక్కడికి మారతారు. సేవా తీర్థ్‌లో ప్రముఖులను కలిసేందుకు అత్యాధునిక గదులు



ఉన్నాయి. ఈ గదులు సాంకేతికంగా అన్ని సౌకర్యాలతో ఉండటమే కాకుండా, భారత సంస్కృతి, సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తాయి. క్యాబినెట్ సమావేశాల కోసం ప్రత్యేకంగా ఓ హాలును రూపొందించారు. ప్రధాన మంత్రి కార్యాలయం ఇప్పుడు ఓపెన్ ఫ్లోర్ నమూనాలో ఉంది. ఇది వర్క్ కల్చర్‌లో మార్పులను తీసుకురావడానికేనని అధికారులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్‌లోని రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో కలిసి ఉంది. నార్త్ బ్లాక్‌లో హోమ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ఉండేవి. వీటిని ప్రస్తుతం కర్తవ్య భవన్‌లోని మార్చారు. బ్రిటిష్ కాలం నాటి ఈ సౌత్, నార్త్ బ్లాక్‌లను 5 వేల ఏళ్ల నాటి పురాతన భారతీయ నాగరికతను తెలియజేసే మ్యూజియంగా మార్చుతున్నారు. దీనికి సంబంధించిన తొలి దశను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రారంభించనున్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ..



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం ఉపయోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆమె ఆరోపించారు. దీనివల్ల నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆమె లేఖ రాశారు. ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఆమె ఈసీకీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారని, అయితే ఈ ప్రక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటు చేసుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇది పెద్ద ఎత్తున డేటా మిస్ మ్యాచ్‌కు దారి తీసిందని, దీనివల్ల నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడుతున్నారని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఈసీ ఇప్పుడు పక్కన పెట్టిందని ఆమె ఆరోపించారు. దీనితో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీ ఎప్పటినుంచో వస్తున్న తన సొంత పద్ధతులను విస్మరించడాన్ని ఆమె ఖండించారు. ఇది ఏకపక్షంగా, అహేతుకంగా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని అన్నారు. ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ ప్రక్రియలోనే లోపం ఉందని ఆమె పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా వరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోందని, సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు.

## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..




తమ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనని భారత్‌కు నూతన అమెరికా రాయబారిగా బాధ్యతలు చేపట్టిన సెర్గియో గోర్ పేర్కొన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమని, ట్రంప్, మోదీల మధ్య విభేదాలు కూడా అలాంటివేనని అన్నారు. వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగడానికి వారు ప్రయత్నిస్తారని తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద దేశమని, రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని గోర్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా వాణిజ్యం ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. భద్రత, సాంకేతికత, ఆరోగ్యం, ఇంధనం వంటి రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. భారతదేశమే తమకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి జనవరి 13న ఇరు దేశాల ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నట్లు సెర్గియో గోర్ వెల్లడించారు.

## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

స్వామి వివేకానంద జీవితం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని ప్రధాని మోదీ అన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ 2026 ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదని మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని తెలిపారు. 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. 2014లో తాను ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారిలో అక్కడున్న వారిలో చాలామంది చిన్నపిల్లలని అక్కడి యువతనుద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. యువత చాలా యాక్టివ్‌గా ఉండాలని ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ యువతకు సూచించారు. నేడు స్వామివివేకానంద జయంతి ఈ రోజును భారత్ జాతీయ యువజన దినంగా జరపుకుంటుంది.

## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ), రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ కలిసి బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (బీఃఎ-544+)లో అసాధారణ వేగంతో రహదారి నిర్మాణం చేసి నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం తెలిసిందే. కేవలం ఆరు రోజుల్లోనే 156 లేన్ కిలోమీటర్లు (అంటే 52 కిలోమీటర్ల స్ట్రెచ్‌లో 3-లేన్ వెడల్పు) నిరంతరంగా పేవింగ్ చేశారు. అందులో ఒక రోజు, జనవరి 6న 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్లు పూర్తి చేశారు అదే సమయంలో 10,675 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ వేయడం కూడా ఒక ప్రపంచ రికార్డు.

57,500 మెట్రిక్ టన్నుల బిటుమిన్ నిరంతరంగా వేయడం, మరియు మొత్తం 156 లేన్ కి.మీ. పేవింగ్‌తో పాత రికార్డులను మించిపోయారు. ఇవన్నీ ఆధునిక మెషినరీ, భారీ టీమ్ వర్క్‌తో, నాణ్యతలో ఏమాత్రం రాజీ లేకుండా సాధించారు. ఇది ఆరు లేన్ హైవేల్లో జరిగిన అద్భుతం. ఈ పనితీరుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు కురిపించారు. మన ఇంజినీర్లు, అధికారులు అసాధ్యాన్ని సాధ్యం చేశారని, నూతన సాంకేతికతతో త్వరగా, నాణ్యమైన రోడ్లు నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ పనులపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ నాలుగు గిన్నిస్ రికార్డులు దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని, నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచ స్థాయిలో సాధించామని ప్రత్యేకంగా రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌ను అభినందించారు. ఈ రోడ్ పూర్తయితే బెంగళూరు-విజయవాడ మధ్య దూరం 100 కిలోమీటర్లు తగ్గి, ప్రయాణ సమయం 12 గంటల నుంచి 8 గంటలకు తగ్గుతుంది. రాయలసీమ, తీర ప్రాంతాలు బాగా కనెక్ట్ అవుతాయి.

# గ్రామ సమస్యలపై చర్చ

మౌలిక వసతులు సమకూర్చుతాం.
తాగునీటి విద్యుత్ దీపాల సమస్య పరిష్కరిస్తాం.
పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి.
గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కాసంతోష్.. ఉప సర్పంచ్ సిలారపు శ్రీనివాస్.
పాల్గొన్న పంచాయితీ కార్యదర్శి సురేందర్ రావు.





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ, రైతువేదికలో, సోమవారం గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా అధ్యక్షతన మొదటి గ్రామసభ జరిగింది. గ్రామ సభకు పాలకవర్గంతోపాటు గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు మాట్లాడుతూ.. పాలకవర్గం ఏర్పడ్డాక మొదటి గ్రామసభ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్. ఉప సర్పంచ్ సిలారపు శ్రీనివాస్. గ్రామంలోని సమస్యలపై గ్రామ ప్రజలతో చర్చించారు. గ్రామంలోని తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో మరో వాటర్ ట్యాంక్ నిర్మిస్తామన్నారు. త్వరలో మిషన్ భగీరథ ఆద్వర్యంలో ఇంటింటా నల్ల కనెక్షన్ పరీక్షిస్తామన్నారు, వీధి దీపాలు ప్రతి వీధిలో వెలిగేలా చర్యలు చేపడతామన్నారు. విద్యుత్ అధికారుల సహకారంతో గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విద్య ఆరోగ్యంపై చర్చించారు. ప్రతి ఇల్లు వాడ ఊరు శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం వీధి వీధికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మల్టీపర్పస్ వర్కర్స్ కి ఇవ్వాలన్నారు. అనారోగ్యాలు దరిచేరకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలన్నారు. . అండర్ గ్రౌండ్ వద్ద వీధి దీపాలు ఉండేలా చూస్తామన్నారు. గ్రామంలోని అంతర్గత రోడ్ల పైన దృష్టి సారిస్తామన్నారు. గ్రామంలోని చెరువు కుంటలు ఆక్రమణకు గురి అయ్యాయని వాటిని సర్వే చేయించాలని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆక్రమణకు గురైన కుంటలను సర్వే చేయిస్తామన్నారు. ప్రజలు పాలకవర్గం చెప్పిన సమస్యలన్నీ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ రిజిస్టర్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో పాటు జిపిఓ శ్యామ్, మిషన్ భగీరథ వర్కింగ్ ఇన్స్పెక్టర్ దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, అంగన్వాడీ టీచర్స్, అరుణ, శారద, తిరుమల, సంధ్యా, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపోల్స్‌కు గులాబీ దళం సన్నద్ధం



**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలను గులాబీ బాస్ కేసీఆర్ ప్రస్తావించడంతో..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా తీసుకుంటున్నారట. మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేలా పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారట. వచ్చే నెలలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. పదవీకాలం ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ మధ్యే జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలుచుకున్నా..4 వేలకు పైగా స్థానాలను గెలిచి బలమైన పోటీ ఇచ్చామని ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతూ వస్తోంది. అయినా పంచాయతీ ఎన్నికల ఫలితాలపై గులాబీ బాస్ కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాలు చెప్తున్నాయ్. కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలిచి ఉండాల్సిందని పార్టీ నేతలతో జరిగిన అంతర్గత సమావేశాల్లో కేసీఆర్ అభిప్రాయపడినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. పంచాయితీ ఎన్నికలు కనుక పార్టీ గుర్తుపై జరిగి ఉంటే..బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని కేసీఆర్ అన్నారట. గుర్తు లేకుండా జరిగిన ఎన్నికల్లోనే ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పారని కేసీఆర్ ఇంటర్నల్ మీటింగ్‌లో కామెంట్ చేశారట. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేదని ఓ రకంగా ఛాలెంజ్ చేసిన కేసీఆర్..ఇప్పుడు పార్టీ గుర్తులతో జరుగబోతున్న మున్సిపల్ ఎన్నికలపై స్పెషల్ కాన్సన్‌ట్రేషన్ పెట్టారట. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మించి కాకపోయినా ఆ పార్టీతో సరిసమానంగానైనా స్థానాలను గెలవాలన్న పట్టుదలతో ముందుకు వెళ్తోందట బీఆర్ఎస్. కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలపై సీరియస్‌గా దృష్టి పెట్టారట. అందుకే ఉమ్మడి జిల్లాల వారిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తున్నారట. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చాక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగితే సత్తా చాటేవాళ్లమన్న తమ అధినేత నమ్మకాన్ని నిలబెట్టేలా మున్సిపల్ ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను గెలుచుకునేలా కేటీఆర్ గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశారట. రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహంగా ఉన్నారని బీఆర్ఎస్ భావిస్తోందట. మరి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీలో ఎవరిది పైచేయి అవుతుందో.? కారు పార్టీ ఎక్స్‌పెక్టేషన్స్‌ను రీచ్ అవుతుందో లేదో చూడాలి మరి.

# విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్



**నల్గొండ :** హైదరాబాద్ నుండి ఏపీకి వెళ్లే ప్రయాణికులతో సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజాము నుంచే వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాలు వేగంగా ముందుకు సాగేలా అధికారులు అదనపు టోల్ బూత్‌లను అందుబాటులోకి తెచ్చారు. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు సుమారు 70 వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఆదివారం కావడతో నేడు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో టోల్ వద్ద అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. కానీ వాహనాలు ఒకేసారి వేల సంఖ్యలో వస్తుండటంతో టోల్ ప్లాజాల వద్ద వాహనదారులకు చిక్కులు తప్పడం లేదు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా సాంకేతిక ఏర్పాట్లు చేయడంతో పాటు, పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద అత్యవసర సేవల కోసం అంబులెన్స్, క్రేన్, పెట్రోలింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఏపీలోని నందిగామ వై-జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో స్వల్పంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు కొంత ఇబ్బంది పడుతున్నారు. సంక్రాంతి సంబరాల వేళ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని ఆర్టీసీ బస్టాండ్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. పండుగకు మరో రెండు రోజులే సమయం ఉండటంతో, ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ సొంతూళ్లకు చేరుకోవడానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లే జనం సంఖ్య విపరీతంగా పెరగడంతో ప్రధాన బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలకు ప్రత్యేక బస్సులను నడుపుతూ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూస్తోంది. శనివారం నుండి సెలవులు కావడంతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పండుగకు ముందే సిద్ధమయ్యారు. రెండు రోజులుగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా కనిపిస్తుంది. హైదరాబాద్‌లో జాబ్ చేసే వారితో పాటు స్థిరపడిన ఏపీ వారంతా తమ స్వగ్రామాలకు పయనమవుతున్నారు. రైళ్లు, బస్సులతో పాటు సొంత వాహనాల్లో సొంతూళ్లకు వెళ్తున్నారు. వ్యక్తిగత వాహనాల్లో సొంతూళ్లకు ఎక్కువ మంది వెళ్తుండటంతో టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు క్యూకడుతున్నాయి.

## నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ

**హైదరాబాద్:** ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు తెచ్చినట్టు చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, ఎంఐఎంపై సంచలన విమర్శలు గుప్పించారు. ఎంఐఎం సూచనలు బీజేపీకి అవసరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'ఉపాధి హామీ కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించాం. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకొచ్చాం. వంద రోజుల పని దినాలను 125కి పెంచాం. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నాం. వ్యవసాయ పీక్ సీజన్‌లో కూలీల కొరత లేకుండా ఈ పథకంతో లబ్ది జరుగుతుంది. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా కొత్త చట్టం చేశాం. రాష్ట్రాలకి అదనపు భారం వేయడమే కాదు.. కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కేంద్రం కూడా 340 కోట్లు లాస్ట్ ఇయర్ కంటే ఎక్కువ రాష్ట్రానికి వస్తాయి. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడం జరిగింది. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాం. పథకాన్ని నీరుగార్చడం కాదు పటిష్ఠం చేశాం. కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రాష్ట్రాలు కూడా బాధ్యత కూడా తీసుకోవాలి. కాంగ్రెస్ దేశంలో రెండు మూడు చిన్న రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది అని చెప్పుకొచ్చారు.

**బీఆర్ఎస్‌కు కౌంటర్..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి..'బీఆర్ఎస్ పని అయిపోయింది. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించాం కదా. గాలివాటం అయితే దేశంలో మూడు సార్లు అధికారంలోకి వస్తామా?. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారు. ఎవరిది గాలివాటమో ప్రజలకు తెలుసు' అని అన్నారు.

**ఎంఐఎంపై వ్యాఖ్యలు..**

పాకిస్తాన్‌లో హిందువులు లేకుండా చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదు. ముస్లిం మహిళ ప్రధాని కావాలని ఎంఐఎం నేత అనడంలో ఉద్దేశం ఏంటి?. దేశ ప్రజలను భయపెట్టే చర్యగా ఎంఐఎం నేతలు ఉన్నారు. అవగాహన లేకుండా దుందుడుకుగా వ్యవహరించడం అసద్‌కు అలవాటు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ చేసి పాకిస్తాన్ భూభాగంలో ఉగ్రవాదులను మట్టుపెట్టారు. దేశం అభివృద్ధి చేసుకోవాలనే దృష్టి పెట్టాం. దేశ రక్షణకు మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎంఐఎం సూచనలు మాకు అవసరం లేదు అని ఘాటుగా విమర్శలు చేశారు.

## ఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధులు

తాను ఇప్పటివరకు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని, సెలవు తీసుకోవాలని అనుకున్నప్పటికీ ఏదో ఒక పని వచ్చిపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులని, వారధులని పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగుల్లో కూడా తనను ఇష్టపడని వారు ఉండొచ్చని, తాను వచ్చిన తరువాత ఉద్యోగుల వేతనాలు ఎలా అందుతున్నాయో గమనించాలని అన్నారు. ఉద్యోగుల డీఏ ఫైళ్లపై సంతకం చేసి ఇక్కడికి వచ్చానని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.1 కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12 వేల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని ఆయన అన్నారు. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయని అన్నారు. పన్నులు పెంచాల్సిన అవసరం లేదని, సరిగా వసూలు చేస్తే చాలని వ్యాఖ్యానించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## సంక్రాంతి కానుకగా..

-మొదటిపేజీ తరువాయి

చెల్లింపులు ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 2026లో పెన్షన్ మరియు డీఆర్ చెల్లింపులు పూర్తిగా అమలులోకి వస్తాయి. ఈ పెంపు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ గ్రాంట్స్ పొందుతున్న వారికి వర్తించదు. కేవలం పెన్షన్ పొందుతున్న వారికి మాత్రమే ఈ లాభం అందుతుంది.

**జిల్లాల పునర్విభజనపై సీఎం రేవంత్ కీలక ప్రకటన**

తెలంగాణలో జిల్లాల పునర్విభజనపై సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. త్వరలో ఈ అంశంపై కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. 'జిల్లాల సరిహద్దులు మార్చాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. అందుకే జిల్లాల పునర్విభజన కోసం ఒక రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నాం. ఈ కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం.

జిల్లాల పునర్విభజనపై అసెంబ్లీలో చర్చ జరిపి, సభ్యుల సలహాలు తీసుకున్నాకే తుది నిర్ణయం తీసుకుంటాం. ఈ అంశంపై అపోహలు పెట్టుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందుగా మండలాల రేషనలైజేషన్, తర్వాత రెవెన్యూ డివిజన్ల రేషనలైజేషన్, ఆ తర్వాతే జిల్లాల పునర్విభజన జరుగుతుంది' అని తెలిపారు.

**రైతులకు గుడ్ న్యూస్**

సంక్రాంతి వేళ తెలంగాణ ప్రభుత్వం రైతులకు కూడా శుభవార్తను అందించింది. సన్న వరిధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల చేసింది. వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన నిధులతో కలిపి ఈ సీజన్‌లో ప్రభుత్వం మొత్తం రూ.1,429 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత వారి వివరాలను నమోదు చేసుకుని, మద్దతు ధరతో పాటు బోనస్ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నారు.

## 'వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే'

-మొదటిపేజీ తరువాయి



ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు. ఈ విషయంలో పాత బాస్‌కు కోపం రావద్దు.. కేసీఆర్‌కు పేరు రావద్దనేది రేవంత్ ఆలోచన. రేవంత్ రెడ్డి నిజాయతీ గల మోసగాడు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ చెప్పేవారు. పదేపదే మోసపోతే ప్రజలదే తప్పు అవుతుంది. అభివృద్ధి పనులకు డబ్బులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. డబ్బులు మూటలు కట్టి దిల్లీకి పంపితే రాష్ట్రంలో పనులకు ఎలా వస్తాయి? ఆంధ్రా కాంట్రాక్టర్లకు సీఎం పెద్దపీట వేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యేనే అంటున్నారు. తమ ప్రభుత్వం వస్తుందో? రాదో? తెలియదు. హామీ ఇవ్వనని జూపల్లి చెప్పారు. హామీలు, పథకాల అమలు గురించి ప్రశ్నిస్తే దూషిస్తున్నారు. అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**ఇప్పుడు గుర్తులు ఉంటాయ్..**

"సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకుండా ఎన్నికలు జరిగాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో మన పార్టీ సత్తా ఏంటో చూపించాలి. కేవలం కేసీఆర్, కారు గుర్తును మాత్రమే గుర్తు పెట్టుకోవాలి. అన్నీ ఆలోచించే అభ్యర్థిని బీఆర్ఎస్ నిలబెడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేకపోయినా కేసీఆర్ ఉంటారని ప్రజలు భావించారు. ఎమ్మెల్యేలు లేకుంటే కేసీఆర్ ఎలా ఉంటారనే లాజిక్ మరిచారు. అందుకే, మళ్లీ తప్పు చేయకుండా, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి. రెండేళ్ల తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పనులు పరుగులు పెడతాయి. కొడంగల్ సహా 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను ఈసారి ప్రజలు బొందపెడతారు. జిల్లాలను ముట్టుకుంటే అగ్గి రగులుతుంది. కాంగ్రెస్‌ను దహించివేస్తుంది" అని కేటీఆర్ అన్నారు.

మంగళవారం 13 జనవరి 2026
అగ్నిధార

# అట్రాసిటీ కేసులు వేగంగా పరిష్కరించాలి





## బాధితులకు సత్వర న్యాయంద

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

**అగ్నిధార న్యూస్ ,(వేములవాడ),:** ఎస్సీ అట్రాసిటీ కేసులను వేగవంతంగా విచారించి చార్జిషీట్లు దాఖలు చేయాలని, తద్వారా బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం వేములవాడకు వచ్చిన రాంచందర్‌కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీతో పాటు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీలు త్వరగా పూర్తిచేసి చార్జిషీట్లు వేయడం వల్ల బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాధితుల సమస్యలు జిల్లా యంత్రాంగానికి వెంటనే చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి, కులాంతర వివాహాలకు అందిస్తున్న ప్రోత్సాహకంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ, ఇటీవల కులాంతర వివాహాలకు ఇద్దరికి రూ.2 లక్షల 50 వేల చొప్పున ఫిక్స్‌డ్ బాండ్లు అందజేశామని తెలిపారు. అలాగే అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కింద ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.1 కోటి 80 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, కాస్మొటిక్ చార్జీలు, యూనిఫాంలు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో పూజలు అంతకు ముందు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించగా అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారికి కూడా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇంచార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## యువతే దేశ భవిష్యత్తు నిర్మాణ శక్తి

### జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ

### 2047 నాటికి భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే యువత నాయకత్వం అవసరం

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** దేశ భవిష్యత్తును నిర్మించే అసలైన శక్తి యువతలోనే ఉందని, విద్య, ఉపాధి, సాంకేతికత, సామాజిక బాధ్యతలపై యువత దృష్టి సారిస్తే 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ గౌరవనీయ ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐఐ యంగ్ ఇండియన్స్ (హైదరాబాద్ చాప్టర్) ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో నిర్వహించిన "యూత్ ఇన్ యాక్షన్: 2047 దిశగా భారతదేశం తదుపరి ఎదుగుదలకు నాయకత్వం" అనే అంశంపై జరిగిన ప్యానల్ చర్చలో ఎంపీ వంశీకృష్ణ ప్రముఖ ప్యానలిస్టుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలోని ఆలోచనా శక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలే దేశ పురోగతికి మూలాధారమని అన్నారు. యువత నాయకత్వ గుణాలు అలవర్చుకొని సమాజాభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమర్థవంతమైన యువ నాయకత్వమే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించగలదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బీ విద్యార్థులతో పాటు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, యువ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి ఘనంగా

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రణాళిక సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి, సబిరెడ్డి వెంకట్రెడ్డి హాజరైనారు. హెడ్మాస్టర్ సంఘం అధ్యక్షులు శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణం విష్ణు, హెడ్మాస్టర్స్ వరలక్ష్మి మల్లికార్జున్, సురేష్ బాబు, అలాగే ఎంఈఓలు శ్రీ మద్దిలేటి, జయశంకర్ , జయరాములు పాల్గొని స్వామీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వందనాలు సమర్పించారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు.

## జాగృతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఘనంగా

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో వివేకానంద జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గాయత్రీ దేవి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి గాయత్రీ దేవి డిప్యూటీ సర్పంచ్ గున్ని సుమిత్ర, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, వార్డ్ నెంబర్ చిన్న రెడ్డి, అంజయ్య, కవి గాయకులు జె వీరేందర్ జి, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు ఆనందం, తిరుమల్ రెడ్డి, జె వీరాజీ, బి రాజకుమార్, డి వెంకటయ్య, బి రాములు,బి అంజయ్య, ఈ రాజు గౌడ్, బి మారుతి,బి శ్రీను, జాగృతి యూత్ మాజీ ప్రెసిడెంట్ జె బుగాజి, బి హనుమంతు, కే అంజనేయులు, డి వెంకటేష్, జి లక్ష్మయ్య, ఏ అశోక్ కుమార్, బి రాజు, జి నవీన్ కుమార్, యూత్ సభ్యులు ఈ మల్లికార్జున్ గౌడ్, ఏం నందకిషోర్, హరి, అనిల్, చారి, బమ్ము నాయక్, అంజి , తదితరులు పాల్గొన్నారు,

## తపస్ రాష్ట్ర కార్యదర్శిగా అమరేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తపస్ రాష్ట్ర కార్యదర్శిగా అమరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, తపస్ వనపర్తి జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శశివర్ధన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, రాష్ట్ర సంఘటనా మంత్రి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆర్జీలను వేగంగా పరీక్షకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి


**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పబ్లిక్ ఇష్యూకు టెక్నో పెయింట్స్!

### రూ.500 కోట్ల సమీకరణ లక్ష్యం

### ప్రచారకర్తగా సచిన్ నియామకం

### ఆ కంపెనీ చైర్మెన్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి




పెయింట్స్ తయారీలో ఉన్న టెక్నో పెయింట్స్ అండ్ కెమి కల్స్ భారీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా పబ్లిక్ ఇష్యూకు రావాలని యోచిస్తోంది. అదే విధంగా కంపెనీ గ్లోబల్ గుర్తింపున కోసం ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్‌ను బ్రాండ్ అంబాసీడర్‌గా నియమించుకుంది. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కంపెనీ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సచిన్ తమ సంస్థకు మూడేండ్లు పాటు ప్రచారకర్తగా కొనసాగనున్నారని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో రూ.500 కోట్ల నిధుల సమీకరణ కోసం ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్‌కు రానున్నామన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే ప్రతిపాదిత పత్రాలను సెబీకి సమర్పించనున్నామని చెప్పారు. గడిచిన 2024-25లో తమ సంస్థ రూ.210 కోట్ల రెవెన్యూ సాధించిందన్నారు. ప్రస్తుత 2025-26లో రూ.450 కోట్ల టర్నోవర్ అంచనా వేస్తోన్నామన్నారు. 2029-30 నాటికి రూ.2,000 కోట్ల రెవెన్యూను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, ఒడిషా, చండీగఢ్‌లో కార్యకలాపాలను కలిగి ఉన్నామని చెప్పారు. ఈ ఏడాది ముగింపు నాటికి హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, రాజస్తాన్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌కు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2026-27లో మధ్యప్రాచ్య దేశాల్లో అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నామన్నారు. వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం 175 పెయింటింగ్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణలో 26,065 పాఠశాలలకు పెయింటింగ్ పనులు ప్రారంభం అయ్యాయని చెప్పారు. 5వేల మందికిపైగా నిపుణులైన పెయింటర్లకు తమ సంస్థ ఉపాధిని కల్పిస్తోందన్నారు.

## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు

### ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు సిపిఎం కృతజ్ఞతలు

### గోదావరిఖనిలో విజయోత్సవ ర్యాలీ, సభ

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేసి నిలబెట్టుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా సోమవారం సిపిఎం గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సిపిఎం పార్టీ కార్యాలయం వరకు ఇండ్ల పట్టాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రామిక భవన్‌లో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి. నాగయ్య మాట్లాడుతూ, నాలుగేళ్ల క్రితం ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో సుమారు లక్ష మంది పేదలు గుడిసెల్లో నివసిస్తున్నారని తెలిపారు. పాములు, తేళ్లు, దోమల భయంతో, కరెంటు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా పేదలు ఓపికతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఇళ్ల అద్దెలు చెల్లించలేకపోవడం, సరైన ఉపాధి లేకపోవడమే దీనికి ప్రధాన కారణమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారందరికీ 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ అంశంపై సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఆరు సార్లు ముఖ్యమంత్రిని కలిసినా, రాష్ట్రవ్యాప్తంగా హామీ అమలుకాలేదన్నారు. అయితే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకుని తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా ఇటీవల 1800 పట్టాల్లో 300 మంది గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యేకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై వీరందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా అదే ప్రాంతంలో ఉన్న మరో 300 మంది పేదలకు కూడా పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని ఇతర ఎమ్మెల్యేలు కూడా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య మాట్లాడుతూ, భూపోరాటంలో భాగంగా గుడిసెలు వేసుకున్న పేదల స్థలాలను ప్రభుత్వ అవసరాల నిమిత్తం తీసుకున్నా వారికి తప్పకుండా పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి, నేడు అమలు చేశారని తెలిపారు. ఇందుకు సిపిఎం జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టాల సాధనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, బాలరాజు, సిపి అడ్మిన్ రాజు, ఏసిపి రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డితో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, పట్టణ కార్యదర్శి ఏ. మహేశ్వరి, నాయకులు మహేందర్ క్రాంతి, భాస్కర్, శివకుమార్, సతీష్, అనూష, దీప తదితరులు, పెద్ద సంఖ్యలో పట్టాలు పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు

## శ్రీచరణ్ జన్మదినం సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ

### సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయం

### దేవి లక్ష్మీ నరసయ్య కన్నాల గ్రామ వార్డు మెంబర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో పంపిణీ

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** కన్నాల గ్రామ పంచాయతీలో వోల్లాల శ్రీచరణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిరుపేద మహిళలకు బియ్యం పంపిణీ చేశారు. వోల్లాల సురేష్ - సునీల దంపతుల కుమారుడైన శ్రీచరణ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామ పంచాయతీ మొదటి వార్డు మెంబర్ బుజ్జక్క (కాసర్ల రాజేశ్వరి) ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పోలీసు ఉద్యోగి, సామాజిక కార్యకర్త దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ.. శ్రీచరణ్ మరిన్ని ఉన్నత చదువులు చదివి, తన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భగవంతుని దీవెనలతో శ్రీచరణ్ అష్టైశ్వర్యాలతో తులతూగుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేసేలా ఎదగాలని ఆయన ఆశీర్వదించారు. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, ఇలా పేదలకు సాయం చేయడం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలందరూ శ్రీచరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ కోసం వెబ్ సైట్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ పనులు వేగవంతమయ్యాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు అందించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, వినోద కేంద్రాలతో కూడిన ఈ భావి నగరం భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతోంది. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ (భారత్ ఫ్యూచర్ సిటీ) ప్రాజెక్టు పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు చేరువ చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఐటీ శాఖలోని ఒక ప్రత్యేక విభాగం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పేరుతో అత్యాధునిక వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పోర్టల్‌ల తరహాలోనే ఇది ఉండనుంది. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో ప్రాథమిక సమాచారం ఉండగా.. కొత్త పోర్టల్‌లో పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కోసం పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలు, అనుమతుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఈ భావి నగరం రూపుదిద్దుకుంటోంది. తొలి దశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణానికి పెంచారు. ఇక్కడ కేవలం ఐటీ, ఫార్మా సంస్థలే కాకుండా గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు కొలువుదీరనున్నాయి. ఇటీవల నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' విజయవంతం కావడంతో పెట్టుబడిదారుల నుంచి భారీగా ఆసక్తి వ్యక్తమవుతోంది. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో భూ సరిహద్దుల నిర్ణయం కోసం ప్రత్యేకంగా 20 మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. వీరు ప్రైవేటు, పట్టా, ప్రభుత్వ భూములను గుర్తించి సరిహద్దులు నిర్ణయిస్తారు. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ శాశ్వత కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో 'ప్రశ్నలు-సమాధానాలు' విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## ప్రాణాంతకంగా మారిన చైనా మాంజా

**హైదరాబాద్ :** చైనా మాంజా మరోసారి ప్రాణాంతకంగా మారుతోంది. నిషేధిత చైనా మాంజా కారణంగా రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతుండటంతో పాటు మూగజీవాలు, పక్షులు భారీగా బలవుతున్నాయి. ఇటీవల పాతబస్తీ ప్రాంతాల్లో చైనా మాంజాకు చిక్కి పదుల సంఖ్యలో పావురాలు మృత్యువాత పడటం కలచివేసే అంశంగా మారింది. గాలిలో కనిపించని విధంగా ఉండే ఈ పదునైన మాంజా పక్షుల రెక్కలు, మెడలను కోసేస్తుండటంతో అవి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇదే మాంజా వాహనదారులకు కూడా ముప్పుగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, ముఖ్యంగా మెడ భాగంలో చైనా మాంజా తగిలి తీవ్ర గాయాలపాలవుతున్న ఘటనలు గతంలోనూ నమోదయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ చార్మినార్ జోన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. డీసీపీ కారే కిరణ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వాహనదారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా సేఫ్టీ రాడ్లను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మెడను రక్షించే విధంగా అమర్చుకునే ఈ సేఫ్టీ రాడ్లు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. పాతబస్తీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహనదారులు వీటిని తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా ఫలక్‌నుమా పోలీసులు చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గాలిపటాల పండుగ సమయంలో పిల్లలు చైనా మాంజా వినియోగించకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. చైనా మాంజా వాడటం చట్టరీత్యా నేరమని, దీని వల్ల మనుషులకే కాకుండా పక్షులు, జంతువులు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని పోలీసులు స్పష్టం చేశారు. సురక్షితమైన నూలు, పర్యావరణానికి హానికరం కాని మాంజానే ఉపయోగించాలని సూచించారు. చైనా మాంజా వాడకం పూర్తిగా ఆపివేయాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు తెలిపారు. నిషేధిత మాంజాను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల ఆనందం ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీసులు కోరుతున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కమాన్‌పూర్‌లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం సోమవారం యువత ఉత్సాహంతో కిటకిటలాడింది. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్ ముందుండి నడిపించారు. గత పదేళ్లుగా నిరంతరంగా ఈ వేడుకలను నిర్వహించడం ఈ సంస్థ ప్రత్యేకతగా నిలుస్తోంది. దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద జీవితం, ఆయన ఆలోచనలు యువతకు ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. చిన్న వయసులోనే దేశసేవకు అంకితమైన ఆయన, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తిని నింపిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. యువతి, యువకులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని సమాజానికి సేవ చేయాలని ఆయన సందేశం ఈరోజు మరింత ప్రాసంగికమని అభిప్రాయపడ్డారు. యువతలో సేవాభావం, కర్తవ్యనిష్ఠ పెంపొందించడమే లక్ష్యంగా విశ్వవిజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ పనిచేస్తోందని సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు



పదార్థాలకు బానిసలైన వారికి సొసైటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌తో పాటు,ముఖ్య వక్తగా జంగపల్లి రాజేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బి.ఆర్.ఎస్. మండల కన్వీనర్ తాటికొండ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, ఇరుగురాల పోశం, జంగపల్లి అజయ్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, నాయకులు అనవేన లక్ష్మి రాజాం, జంగపల్లి పెద్ద శ్రీనివాస్, జంగపల్లి సతీష్,కొమ్ము శ్రీనివాస్, చిప్పకుర్తి సతీష్, వార్డు మెంబర్లు మెరుగు కుమార్, గుంజపడుగు నవీన్, పంజా సాయిరాం, తూటి రాజ్ కుమార్, పచ్చునూరి రాజు తో పాటు మాల్యాల కుమార్,జుల నాగరాజు, మల్యాల మహేష్, కంపెల్లి స్వరాజ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్,మోర ప్రశాంత్, కమ్మగోని అనిల్, జంగపల్లి సారయ్య, రణవేన రమేష్,టెక్కమ్ మహేష్, గన్నెవరపు నర్సన్న, సాగర్ల నరేష్ కుమార్, జంగపల్లి రవి, ఈదునూరి నాగరాజు,తుండ్ల ఐలయ్య తదితరులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## సిద్దిపల్లి గ్రామ సభలో కీలక తీర్మానం




**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ బంగారు కళ్యాణి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పారిశుధ్యం, త్రాగునీరు, సమస్యల పై సోమవారం చర్చ జరిగింది. గ్రామం లో సిబ్బంది కొరత ఉందని గుర్తుంచి గ్రామస్తులకు తెలియజేశారు,ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, సెక్రటరీ అమల , శ్రీలత, ఆశవర్కర్ శ్రీలత, అంగన్ వాడి స్కూల్ టీచర్, మరియు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్,ఉపసర్పంచ్‌లను శాలువతో సత్కరించిన వివోఏలు



**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్** కమాన్‌పూర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్‌లను విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు(వివోఏ) శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేఘమాల,శైలజ,సుమలత సంధ్య,సరిత,భాగ్య స్వప్న,శ్రీహర్షిత పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం కప్ క్రీడలకు శ్రీకారం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్‌పూర్ మండలంలో సీఎం కప్202526 క్రీడా వేడుకలకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన టార్చ్ లైట్ ర్యాలీతో క్రీడా పోటీలకు అధికారికంగా ఆహ్వానం పలికారు. జనవరి 17 నుంచి 22 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు జరగనున్నాయి. ఎంపీడీవో ప్రియాంక మాట్లాడుతూ, ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు సీఎం కప్ అధికారిక వెబ్‌సైట్, మీ సేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఫోటో, ఆధార్ కార్డు, వయస్సు ధృవపత్రం అప్లోడ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా పోటీల్లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ టార్చ్ ర్యాలీలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఏ. సురేష్, పీఈటీ సంఘాల ప్రతినిధులు వి. సురేందర్, దాసరి రమేష్, షఫియుద్దీన్, బి. వాసు, బి. సత్యనారాయణతో పాటు ప్రణయ్ కుమార్, ఎన్. శ్రీనివాస్, శివ, మధుకర్, పీడీలు, పీఈటీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రీడా సంబరం యువతలో ప్రతిభను వెలికి తీయనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కల్వకుర్తి మానవహక్కుల కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా సాముల రమేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఉప కార్యాలయంలో, తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు, జనరల్ సెక్రెటరీ గార్లపాటి సతీష్ కుమార్ తో కలిసి రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడిగా పన్నాల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి డివిజనల్ ప్రెసిడెంట్‌గా సేవకుల శివప్రసాద్, కల్వకుర్తి మండల బోర్డ్ ప్రెసిడెంట్‌గా చెరుక నరసింహులు, కల్వకుర్తి మండల బోర్డ్ జనరల్ సెక్రెటరీగా సాముల రమేష్ నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఏల సురేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు విజమానుల రాము, ఉమెన్ వింగ్ తెలంగాణ స్టేట్ బోర్డ్ జనరల్ సెక్రెటరీ సుమా భార్గవ్ గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 - సమానత్వ హక్కు, ఆర్టికల్ 19 - ప్రాథమిక స్వేచ్ఛలు, ఆర్టికల్- 21 జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమైన



మౌలిక హక్కులని స్పష్టం చేశారు. ప్రజలపై అక్రమ అరెస్టులు వేధింపులు, దౌర్జన్యాలు, మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల పై జరిగే అన్యాయాలను చట్టబద్ధంగా ప్రశ్నించడం మానవ హక్కుల కార్యకర్తల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రతి పదవి చట్ట పరిధిలోనే పనిచేస్తూ, పోలీస్, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ విభాగాల చర్యల్లో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన కనిపిస్తే, వాటిని సాక్ష్యాధారాలతో నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం సాధించే వరకు పోరాడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. ఎలాంటి వ్యక్తిగత దూషణలు, చట్ట విరుద్ధ చర్యలకు తావు లేకుండా, రాజ్యాంగబద్ధంగా మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో స్పష్టం చేశారు.










# క్రీడలు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ యువత ఆధ్వర్యంలో లింగరావుపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-7 క్రికెట్ టోర్నమెంట్ ను లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి మరియు వార్డు సభ్యులు ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 5 టీములు పాల్గొనగా టోర్నమెంట్ మొత్తానికి శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస రెడ్డి 50,000 రూపాయలు మొదటి బహుమతి అందజేస్తా అని ప్రకటించడం జరిగింది. అలాగే ఒక్కొక్క టీమ్ కి డిప్యూటీ సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి, వార్డు సభ్యులు టేకూరి శివలింగం మల్లెమొగ్గల రాజేష్ బండగల జంగయ్య టీషర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన మొదటి సాధారణ సమావేశం

## పలు వంశాలపై చర్చ జరిపిన సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ మొదటి సాధారణ సమావేశం నిర్వహించడం జరుగింది. సమావేశానికి ఎజెండా అంశాలు గ్రామ పంచాయతీ ఆదాయ, వ్యయాలపై చర్చ జరిపారు. ప్రత్యేక అధికారి పాలనలో అయినా వ్యయాలపై చర్చ పారిశుధ్యం పై చర్చహరిత హారం పై చర్చ అభివృద్ధి అంశాలపై చర్చ ఇతర అంశాలు చర్చ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో చర్చ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి, మరియు వార్డు సభ్యులు బొచ్చుపల్లి లక్ష్మీదేవి మల్లెముగల శ్రీజ టేకూరిశివలింగం వెల్దండరమ్య రాజమౌనీ భాగ్యలక్ష్మి టేకురిసుమన్ బూత్కూరు వెంకట్ రెడ్డి బండగల జంగయ్య బొచ్చుపల్లి శేఖర్ రబ్బాని మరియు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కడ్తాల్ మండల రైతుల భూముల పై గ్రీన్ ఫీల్డు రోడ్డు భారము మోపొద్దు

## మండలంలో గ్రీన్ ఫీల్డు రోడ్డు సర్వేను వెంటనే నిలిపివేయాలి.

### రైతులతో కలిసి ఆర్డీఓ,తహసిల్దార్ లకు వినతి

### రైతులకు అండగా బీఆర్ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కడ్తాల్ మండలంలో ప్రతిపాదిత గ్రీన్ ఫీల్డు రోడ్డు ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎక్వాయిపల్లి, మగ్రిపల్లి గ్రామాల రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక తహసిల్దార్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సోమవారం కందుకూరు రెవెన్యూ డివిజినల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి, కడ్తాల్ తహసీల్దార్ జయశ్రీ లకు వినతి పత్రాన్ని అందించి రైతుల బాధలను,నష్టపోతున్న తీరును వివరించి, వారిని ఆదుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఎల్ ఎచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సారవంతమైన వ్యవసాయ భూములను గ్రీన్ ఫీల్డు పేరుతో రైతుల నుండి స్వాధీనం చేసుకోవడం అన్యాయమని, రైతుల సమ్మతి లేకుండా ఒక్క ఎకరం కూడా తీసుకోవద్దని డిమాండ్ చేశారు. బలవంతంగా భూములు తీసుకోవాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ మాట్లాడుతూ,కడ్తాల్ మండలం లో వేలాదిమంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాజెక్టుతో రైతులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే గ్రీన్ ఫీల్డు రోడ్డు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల జీవనాధారమైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించాలని నాయకులు కోరారు. ప్రతిపాదిత రోడ్డుతో ఏ వర్గానికి న్యాయం జరుగుతుందో ప్రభుత్వం తెలపాలని డిమాండ్ చేశారు. రైతులపై భారం మోపే ఈ రోడ్డును రద్దుచేయాలని కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు జోగు వీరయ్య,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, కృష్ణయ్య, ముత్యాలు,అమర్ సింగ్, కొట్యా నాయక్, చెన్నయ్య, యాదయ్య,రాఘవ రెడ్డి,శంకర్ రెడ్డి,చంద్రయ్య,

## సుల్తానాబాద్‌లో సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ.......




**సుల్తానాబాద్, జనవరి 12():**పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ ,పాల్గొని క్రీడాజ్యోతిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ స్థాయిలోని క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో సీనియర్ క్రీడాకారులు గుణపతి, అమీర్ శెట్టి రాజలింగం, అబ్బయ్య గౌడ్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,పేట కార్యదర్శి దాసరి రమేష్, గెల్లు మధుకర్, ఆలేటి సంపత్, వెంకటేష్, ప్రణయ్, సత్యం, శివ, ఎల్లె రాజు అజ్జుతో పాటు పలువురు క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముందస్తుగా ముగ్గుల పోటీలు

**సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెద్దపల్లి మండలం మూలసాలలో గ్రామ పంచాయితీ, సర్పంచ్ జూపాక శ్వేత అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ మహిళ సంఘ సభ్యులకు గ్రామ మహిళలకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లికలతో అలంకరించారు. మహిళలు వేసిన ముగ్గులు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ శ్వేత, బీసీ నాయకురాలు సరోజ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవేని అశోక్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తుది ఓటరు జాబితా విడుదల

**60 డివిజన్లలో 1,83,049 మంది ఓటర్లు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం ) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ (ఆర్ఎంసీ) పరిధిలోని తుది ఓటరు జాబితాను సోమవారం అధికారికంగా విడుదల చేశారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్వో ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, ఖాజా, టీపిబీఓలు హిమజ, సిందూజ తదితరులు పాల్గొన్నారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 60 డివిజన్లలో 1,83,049 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 91,441, మహిళలు 91,578, ఇతరులు 30 మంది ఉన్నట్లు తెలిపారు.తుది ఓటరు జాబితాను ప్రజలు పరిశీలించి, తమ పేరు, వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని అధికారులు సూచించారు. రానున్న ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఆస్తి కోసం పెంచిన తల్లిని చంపిన దత్తత కొడుకు

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని కోమండ్లపల్లి గ్రామానికి చెందిన ఐలవేణి భాగ్యమ్మ కు సంతానం లేకపోవడంతో, తన మరది కొడుకు ఐలవేణి సాయిని దత్తత తీసుకుంది.గత 4 నెలల క్రితం భాగ్యమ్మ భర్త రాజయ్య చనిపోవటంతో సాయి మద్యానికి బానిసగా మారి ఎలాంటి పనులు చేయకపోవడంతో అతడిని తరచుగా భాగ్యమ్మ మందలించేది.దీనిని మనస్సులో పెట్టుకుని, ఆమెను చంపితే ఆమెకు సంబంధించిన ఆస్తి కూడా అతనికే వస్తుందని నిందితుడు తన దత్తత తల్లిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. పదకొండవ తేదీ రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో, మృతురాలిని హత్య చేయాలనే ఉద్దేశంతో నిందితుడు ఆమెకు మద్యం తాగించి, అనంతరం గొంతు నులిమి హత్య చేయడం జరిగింది. మృతురాలి బంధువులు నిందితున్ని గట్టిగా నిలదీయడంతో విషయం వెలుగు లోకి వచ్చింది. మృతురాలి అన్న పిట్టల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్ర కుమార్ కేసు నమోదు చెయ్యగా సిఐ సుల్తానాబాద్ సుబ్బా రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం తలకొండపల్లి గ్రామానికి చెందిన ఈసారి పెద్ద లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ద్వారా తెలుసుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేకర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతి ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్, వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్, జంగయ్య, రవి, దశరథం, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట,కోడిపందాలపై పటిష్ట నిఘా

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని12** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని హిందూ వాహిని ఆధ్వర్యంలో 163వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ర్యాలీలో పాల్గొన్న యువత స్వామి వివేకానంద ఆశయాలు, ఆదర్శాలను ప్రచారం చేస్తూ, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని నినాదాలు చేశారు. యువతే దేశ భవిష్యత్తు అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ర్యాలీ అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు యువత జీవితానికి మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో సానుకూల మార్పు రావాలంటే యువత సక్రమ మార్గంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని స్టేట్ ప్రెసిడెంట్ కాంతాల సంతోష్, మంతిని శివ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోలివాడ శ్రీకాంత్‌తో పాటు కార్యకర్తలు చందనగిరి శివ, ఈదునూరి వెంకటేష్, అరెందల రవీందర్, మీసాల సాయి, వర్షిత్, కుమ్మరి సురేష్, మహేష్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు సోమారపు అరుణ్‌లావణ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, సిలివేరి అంజి, ఈదునూరి చిరంజీవి, లంక వినోద్, మిట్టపెల్లి రవి, ఆద్లూరి నవీన్, బాధవత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన విధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్,ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని విధి దీపాలు మరమ్మతులకు గురవడంతో గ్రామ పంచాయతీ లో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు లేక ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా మరమ్మతులకు గురైన వాటి స్థానంలో సోమవారం నూతన విధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగన్ వార్డు సభ్యులు మల్లేష్. దేవేందర్. తావుర్య సీతారాం. కవిత మణిపాల్.భారతి మణిపాల్.నాయకులు భాస్కర్.సురేష్. రాజ్ కుమార్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సిబ్బందికి సంక్రాంతి పండగ బోనస్

**చీర తో పాటు 1500 రూపాయలు అందజేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి రామ కృష్ణాపురం గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న గ్రామ సిబ్బంది కి సంక్రాంతి పండగ బోనస్ కింద మహిళ సిబ్బందికి చీర 1500 రూపాయలు అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వారు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, రబ్బాని, వార్డు సభ్యులు మరియు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా ముగ్గుల పోటీలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 14న కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు ఉదయం 7 గంటల నుంచి పోటీలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా పోటీలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి రూ. 5000/- పట్టుచీర, రెండో బహుమతి రూ. 3000/- పట్టుచీర ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొన్న మహిళలందరికీ గిఫ్ట్ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# పూతరేకులు తేస్తే.. హైదరాబాద్ తీసుకెళ్లిపోతా: హీరోయిన్ కామెంట్స్ వైరల్

శర్వానంద్ హీరోగా వస్తోన్న సంక్రాంతి సినిమా నారీ నారీ నడుమ మురారి. ఈ చిత్రంలో సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే ట్రైలర్ రిలీజవ్వగా ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుంది. లిఈ నేపథ్యంలో నారీ నారీ నడుమ మురారి మేకర్స్ గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఏపీలో ఆత్రేయపురంలో జరిగిన ఈ వేడుకలో హీరోయిన్స్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త తన కోరికను ఆడియన్స్‌తో పంచుకుంది. తనకు ఇక్కడ ఫేమస్ అయిన పూతరేకులు కావాలని అడిగింది. ఎవరైనా ఇంట్లో తయారు చేసిన పూత రేకులు తెచ్చిఇవ్వాలని ఫ్యాన్స్‌ను కోరింది. డ్రై ఫ్రూట్స్‌తో చేసిన పూతరేకులు తీసుకువస్తే.. హైదరాబాద్‌కు పట్టుకెళ్లిపోతానంటూ కామెంట్స్ చేసింది. హీరోయిన్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. నారీ నారీ నడుమ మురారి టీం సంక్రాంతి ఆఫర్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ (రాష్ట్రుతీఝుఖుఅ) నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ నారీ నారీ నడుమ మురారి (ఛీఱతీఱ ఛీఱతీఱ ఛీ౧ఎబమ్హ వీబతీఝతీఱ). రాష్ట్రుతీఝు 37గా వస్తోన్న ఈ చిత్రానికి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని పలు చిత్రాలు టికెట్ రేట్లను పెంచుకుని బరిలో దిగుతున్నాయని తెలిసిందే. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో నారీ నారీ నడుమ మురారి టీం మాత్రం మూవీ లవర్స్‌కు శుభవార్తను షేర్ చేసింది. సాధారణ టికెట్ ధరలకే ఈ మూవీని విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. శర్వానంద్ టీం తీసుకున్నఈ నిర్ణయం ఖచ్చితంగా సంక్రాంతికి నిర్మాతలకు బాగా కలిసొచ్చే విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సంక్రాంతికి అసలైన పండుగ ఆఫర్.. ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. అదనపు ఛార్జీలు ఏం లేవు.. అంటూ శర్వానంద్ కోడిపుంజును చేపబట్టుకున్న లుక్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తుండగా.. మేకర్స్ ఇప్పుడు ట్రైలర్‌ను కూడా షేర్ చేశారు. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చి జాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్భిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఒక హీరో రెండు ప్రేమకథలు.. ముగింపే లేని సమస్య అంటూ రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.

## భారీ అంచనాల మధ్య వచ్చిన 'పరాశక్తి' .. డిజాస్టర్‌తో శ్రీలీల ఆశలు గల్లంతు



సంక్రాంతి పండుగను లక్ష్యంగా చేసుకుని కోలీవుడ్‌లో భారీ హైప్‌తో విడుదలైన పరాశక్తి తొలి షోల నుంచే మిశ్రమ స్పందనను అందుకుంటోంది. శివకార్తికేయన్ కథానాయకుడిగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా రవి మోహన్ విలన్ పాత్ర, అథర్వ కీలక పాత్రతో పాటు, శ్రీలీల కోలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలి సినిమా కావడంతో ఆసక్తి మరింత పెరిగింది. అయితే సినిమా చూసిన ప్రేక్షకుల్లో కథ ఉద్దేశం బాగున్నప్పటికీ, కథనం మరింత బలంగా ఉండాల్సిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. స్క్రీన్‌ప్లేలో సరైన ఉత్కంఠ లేకపోవడం, కొన్ని సన్నివేశాలు అనవసరంగా లాగినట్లు అనిపించడం వల్ల సినిమా ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయిందని టాక్. దీంతో వాయిదా పడిన ఇతర భారీ చిత్రాల వల్ల ఏర్పడిన ఖాళీని పరాశక్తి పూర్తిగా భర్తీ చేయలేకపోయిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాతో తమిళ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనుకున్న శ్రీలీలకు ఫలితం మాత్రం అంత అనుకూలంగా కనిపించడం లేదు. ఇప్పటికే తెలుగులో వరుస సినిమాలు చేసినప్పటికీ, ఇటీవల ఆమె నటించిన చిత్రాలు ఆశించిన విజయాలు సాధించలేకపోయాయి. అందంతో పాటు డాన్స్, ఎనర్జీ ఉన్నప్పటికీ, సరైన బ్రేక్ కోసం ఆమె ఇంకా ఎదురుచూస్తూనే ఉందన్న అభిప్రాయం బలపడుతోంది. సుధా కొంగర సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు సాధారణంగా బలంగా ఉంటాయన్న పేరు ఉంది. అలాంటి దర్శకురాలి సినిమాలో అవకాశం రావడంతో శ్రీలీల పాత్ర కెరీర్ మలుపు అవుతుందని భావించారు. లుక్‌లో మార్పులు, నటనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినా, 'రత్నమాల' పాత్ర ప్రేక్షకులపై పెద్దగా ముద్ర వేయలేకపోయిందని విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా, సినిమాకు సంబంధించిన కొన్ని డైలాగులు వివాదాలకు దారితీశాయి. ముఖ్యంగా తమిళ వెర్షన్‌లో ఉపయోగించిన కొన్ని పదాలపై తెలుగు ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సోషల్ మీడియాలో చర్చలు ఊపందుకున్నాయి. సెన్సార్ చేసినప్పటికీ ఆ అంశంపై నెగిటివ్ ప్రచారం సినిమాపై ప్రభావం చూపిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే, కోలీవుడ్‌లో కొత్త ఆశలతో అడుగుపెట్టిన శ్రీలీలకు పరాశక్తి పెద్ద బ్రేక్‌ను ఇవ్వలేకపోయిందనే భావన బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె తెలుగులో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్పై ఆశలు పెట్టుకుంది. ఆ సినిమా విజయం సాధిస్తే, మళ్లీ ఆమె కెరీర్‌కు కొత్త ఊపిరి దక్కే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## గోల్డెన్ గ్లోబ్స్ 2026లో 'అడాల్‌సెన్స్' సిరీస్ దూకుడు.. యువ నటుడి అరుదైన ఘనత



అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న అడాల్‌సెన్స్ సిరీస్ మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. తాజాగా ప్రకటించిన గోల్డెన్ గ్లోబ్స్ 2026 అవార్డుల్లో ఈ సిరీస్‌కు కీలక విభాగాల్లో గౌరవం దక్కింది. ముఖ్యంగా నటన విభాగాల్లో రెండు ప్రధాన అవార్డులు సొంతం చేసుకోవడంతో ఈ షో స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. ఈ సిరీస్‌లో తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఓవెన్ కూపర్ అత్యంత చిన్న వయసులోనే ఉత్తమ సహాయనటుడు (టీవీ సిరీస్) గా గోల్డెన్ గ్లోబ్ అందుకుని అరుదైన రికార్డు సృష్టించాడు. అతని ప్రదర్శనపై మొదటి నుంచే విమర్శకుల నుంచి ప్రశంసలు రావడంతో ఈ అవార్డు అతని కెరీర్‌కు కీలక మైలురాయిగా మారింది. 83వ వార్షిక గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ ప్రదానోత్సవం కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్‌లో ఉన్న బెవర్లీ హిల్టన్ హోటల్ లో అట్టహాసంగా జరిగింది. అదే సమయంలో ఉత్తమ నటుడు (టీవీ సిరీస్) విభాగంలో స్టీఫెన్ గ్రాహంకు అవార్డు లభించింది. సిరీస్‌లో ఆయన పోషించిన పాత్రకు గల లోతు, భావోద్వేగాల తీవ్రత ఈ గౌరవాన్ని అందించిందని విశ్లేషకులు చెబుతున్నారు. అవార్డు స్వీకరణ సమయంలో ఓవెన్ కూపర్ తన ఆనందాన్ని పంచుకుంటూ, తనతో కలిసి పనిచేసిన అనుభవజ్ఞులైన నటీనటుల నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రయాణమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఈ ఏడాది గోల్డెన్ గ్లోబ్స్ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపేందుకు ప్రముఖ స్టాండ్-అప్ కామెడియన్ నిక్కీ గ్లేజర్తో పాటు గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా వ్యాఖ్యాతలుగా వ్యవహరించడం విశేషంగా మారింది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు గుర్తింపు పొందిన ప్రియాంక హాజరు ఈ వేడుకకు అదనపు ఆకర్షణగా నిలిచింది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటుల ప్రతిభకు ఈ వేడుక వేదికగా నిలిచింది

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com